

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రేమతత్వం, సమానత్వం ప్రబోధించిన బస్వేశ్వరుడు

**కొందుర్గు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** ప్రేమతత్వం, సమానత్వం బసవతత్వం ప్రబోధించిన మహాత్ముడు బసవేశ్వరుడని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం బసవేశ్వర జయంతి సందర్భంగా కొందుర్గులో స్థానిక వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్‌త కలిసి బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జాతికి అందించన అంశాలను వివరించారు. నేటి యువత బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక పంచలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హోమంలో ఆయన పాల్గొనగా నిర్వహకులు ఎమ్మెల్యేను శాలువలతో సన్మానించారు. అనంతరం వీరశైవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కావలి ఆదిలక్ష్మి యాదయ్య, దేవలాయ ఛైర్మన్ గోపాల్, వీరశైవ సంఘం ప్రముఖులు పటేల్ రాజాలింగం, ప్రభులింగం, ఆనంద్‌కుమార్ మల్లికార్జునప్ప, అగ్గనూరు వజ్రలింగం, బద్రప్ప, గుమి రవికుమార్, విశ్వం, గొంగళ్ల బసప్ప, మల్లికార్జున్ వివిధ పార్టీల నాయకులు పెద్ది శ్రీనివాస్‌గుప్తా, బోయ శ్రీశైలం, లక్ష్మయ్యగౌడ్, రామస్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు నర్సింలుగౌడ్, బద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 23,(ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. ఆదివారం మండలంలోని ఎదిర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దానపుల కార్తీక్, ఉపాధ్యక్షుడిగా దనపుల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాపోల్ రవితేజ, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్, భాను, హరికృష్ణ, శ్రీను, చెన్నయ్యలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అలాగె యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఊరడి శ్రీను, ఉపాధ్యక్షుడిగా మహెందర్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాపోలు బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకటకృష్ణ, కార్యదర్శిగా వడ్డె శ్రీరామ్, కార్యవర్గ సభ్యులుగా బాలు, శ్రీధర్, రమేష్, ఖాజలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల
# ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం

### మేడ్చల్‌లో హాథ్‌సేహాథ్‌జోడో యాత్ర ప్రారంభం
### -బిజెపి, బీఆర్ఎస్‌లకు గుణపాఠం: వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోస పూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఆదివారం ఏఐసీసీ పిలుపు మేరకు హాథ్‌సేహాథ్‌జోడో యాత్ర చేపట్టారు. మేడ్చల్ నియోజకవర్గ, మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన యా త్రను టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ సమన్వయకర్త వజ్రేశ్‌యాదవ్ ప్రారంభించారు. శ్రీగోదారంగమన్నార్ నాయకస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి యాత్రను నిర్వహించారు. ఎదులాబాద్, మాదారం, మర్రిపల్లిగూడ గ్రామాల్లో డప్పు, డీజేల శబ్దాల మధ్య నాయకులు ర్యాలీలు, పాదయాత్రలు చేసి ప్రజలను కలుసుకున్నారు. వజ్రేశ్‌యాదవ్ ఇంటింటికి, దుకాణా లకు తిరుగుతూ హాథ్‌సేహాథ్‌జోడోయాత్ర కరపత్రాలను పంపిణీ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలను తెలియజేశా రు. కుచ్‌కాసాత్‌ఖుద్‌కావికాస్, సిర్ఫ్‌ప్రచార్ ఔర్ పరివార్‌వాద్, సబ్‌కే సాద్ విశ్వాస్‌ఘాత్, కుచ్‌కాసాథ్, ఖుడ్‌కావికాస్-సబ్కేసాథ్ విశ్వస్ ఘాత్, మోసపూరిత సర్కార్ బీఆర్ఎస్-అమలుకు నోచుకొని బీఆర్ఎస్ ఎన్నికల హామీలు అనే నినాదాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచారు. ఎదులాబాద్‌లో హాత్‌సేహాత్‌జోడో యాత్ర ఇంచార్జ చారుకొండ వెంకటేశ్‌తో కలిసి మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహనికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గ్రామకమిటీ అధ్యక్షులు సామల అమర్ కాంగ్రెస్‌పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. వజ్రేశ్‌యాదవ్, వెంకటేశ్, మహేశ్‌గౌడ్, రాజేశ్‌లు మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వాలను విమర్శించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఎ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎంపిటిసి సభ్యులు గట్టగళ్ల రవి, పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, బత్తుల రామలింగ ంగౌడ్, గజ్వేల్ ఇంచార్జ్ గొనె మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, బోడుప్పల్ ఎంసీ కార్పొరేటర్ తోటకూర అజయ్‌యాదవ్, లీగల్‌సెల్ రాష్ట్ర సంయుక్త కన్వీనర్ పాలడుగు అమరేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు టి.సరిత, వరలక్ష్మి, బర్ల అనిత, ఓబీసీ సెల్ మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు బండ్లగూడెం నాగేశ్ గౌడ్, ఎస్‌టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, పీర్జాదీగూడ ఎంసీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, జవహర్‌నగర్ అధ్యక్షులు శ్రీకాంత్, కీసర అధ్యక్షులు కోళ్ల కృష్ణయాదవ్, నాగారం అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మూడుచింతలపల్లి అధ్యక్షులు నర్సింహులుయాదవ్, చౌదరిగూడ అధ్యక్షులు కట్ల అంజనేయులుగౌడ్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు మహ్మద్ షఫీయుద్దిన్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు రాహుల్‌యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మెట్టు రమేశ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త శశాంత్‌గౌడ్, మాజీ అధ్యక్షులు బద్దం రుక్వర్ధన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మండల, మున్సిపల్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, బొక్క సంజీవరెడ్డి, మండల ఎస్‌సీ సెల్ అధ్యక్షులు నాగులపల్లి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాథం, జవాజీ సత్తయ్య, పన్నాల ప్రభాకర్‌రెడ్డి, వార్డుసభ్యులు మంచాల సుధాకర్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కప్పరి బాస్కర్‌గౌడ్, కొత్త కిషోర్‌గౌడ్, మర్రిపల్లిగూడ అధ్యక్షులు అశోక్, మాదారం అధ్యక్షులు ప్రసాద్, నాయకులు రాజిరెడ్డి, కంట్లం ఓంప్రకాష్, సామల నవీన్, బింగి రాజేందర్‌గౌడ్, కవాడి మాధవరెడ్డి, నీరజ్‌గౌడ్, వినయ్, మధు, గంగి శంకర్, కొత్త ప్రభాకర్‌గౌడ్, మహ్మద్ ముజీబ్, మహేందర్‌యాదవ్, మెట్టు నర్సింహ్మా, బాలక్రిష్ణ, బస్వయ్య, రమేశ్, ప్రసాద్, నరేశ్, బాబు, రవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో హాథ్‌సేహాథ్‌జోడో యాత్రలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

## విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం
### సమ్మె కొనసాగించే కార్మికులపై ఎస్మా చట్టం
### సమ్మెలో ప్రజలకు విద్యుత్ సమస్యలు సృష్టిస్తే చర్యలు

**తాండూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ జయరాజ్ తెలిపారు. విద్యుత్ సంస్థలో వివిధ స్టేషన్ ఆపరేటర్లు, ఓఆండ్ఎం విభాగంలో పనిచేస్తున్న హెచ్-82 ఆర్టిజన్స్ యూనియన్ కార్మికులు ఈ నెల 25నుండి వారి సమస్యలపై సమ్మె కొనసాగిస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉంటే దగ్గరలోని విద్యుత్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అదేవిదంగా ఎవరైనా వ్యక్తులు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల దగ్గర, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర, విద్యుత్ లైన్ల దగ్గర సమస్యలు సృష్టించే అవకాశం ఉందని అన్నారు. అలాంటి కార్యక్ర మాలకు పాల్పడే వారిపై, కృత్రిమంగా విద్యుత్ సరఫరా లేకుండా చేయాలని ప్రయత్నింస్తున్నట్లు తెలిస్తే దగ్గరలోని విద్యుత్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమస్యలు సృష్టించేవారి ఫోటోలో, వీడియేలు తీసి అధికారులకు షేర్ చేయాలని కోరారు. సమ్మె కొనసాగించే ఆర్టిజన్ కార్మికులపై ఎస్మా చట్టం అమల్లోకి వస్తుందని తెలిపారు. అదేవిదంగా సమ్మెలో భాగంగా హెచ్-82 ఆర్టిజన్స్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ల స్థానంలో ప్రత్యేకంగా డిపార్ట్‌మెంట్ వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలుంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9493193177, 9491441225 ఫోన్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమం
### మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్




మాట్లాడుతున్న ప్రభుకుమార్

**పెద్దేముల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమం ఆగదని మండల సాధన సమితి సభ్యులు, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ హెచ్చరించారు. పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి చౌరస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేస్తున్న రిలే నిరహార దీక్షఆదివారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ గత పదహారు రోజులుగా రిలే నిరహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. అత్యధిక గిరిజనులు ఉండే ప్రాంతంతో పాటు విద్య, వైద్యంకు దూరంగా ఉండటంతో తట్టెపల్లి అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. మండల ఏర్పాటుకు కావలసిన జనాభా, వనరులు ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఎందుకు ప్రకటించడంలేదని ప్రశ్నించారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, మండల సాధన సమితి కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ గేమ్యానాయక్, సభ్యులు ముక్తార్, హబీబ్, పండరి, మైనొద్దిన్,జహంగీర్, చంద్రప్ప, షబ్బీర్, మోయిన్, విద్యాకర్, రాజు, మాణిక్‌పటేల్, మోయిజొద్దిన్, ఫారుఖ్, ఖాసీంషాబ్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం



కొడంగల్‌లో బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్,ఏప్రిల్ 23ప్రభాతవార్త**

టీపీసీసీ అద్యక్షులు,ఎంపీ రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను యువజన కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు.ఈ సందర్బంగా ఆదివారం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,సింగర్ నర్సింహల అద్వర్యంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిస్తు ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతు నీతి నిజాయితికి మారుపేరుగా నిలుస్తు సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా అనేక పోరాటాలతో రాజకీయాల్లో కొనసాగుతున్న రేవంత్‌రెడ్డిపై తప్పుడు కూతలు కూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.తక్షణమే రేవంత్‌రెడ్డిపై చేసిన వాఖ్యలను ఈటెల ఉపసంహరించుకొని బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,కొడంగల్ నయ్యూం, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్, శంకర్‌నాయక్,భీంరాజ్, దాము, రాము, ఆసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్నస్వామి కళ్యాణోత్సవం

**కొందుర్గు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** మల్లన్న స్వామి కళ్యాణోత్సవమును భక్తి శ్రద్దలతో రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో మల్లన్న స్వామి ప్రతిష్ట చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మహిళ తెలంగాణ సంప్రాదాయ పద్దతిలో తయారు చేసుకొన బోనాలను నెత్తిన ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలు, శివ సత్తుల పునకలతో వెనుకాల ర్యాలీగా వెళ్లి మల్లన్న చూట్టు ప్రదక్షణలు చేసి మొక్కుబడి తీర్చుకున్నారు. అనంతరం మల్లన్న స్వామి కళ్యాణోత్సవమును భక్తి శ్రద్దలతో ఘనంగా జరిపించారు. అక్కడే అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గాడిబావి హనుమాన్ దేవాలయం వద్ద బోనాల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచి కావలి ఆదిలక్ష్మియాదయన, కుర్మ సంఘం నాయకులు లచ్చయ్య, దయ్యాల శేఖర్, బుచ్చయ్య, కటికం అంజయ్య, అర్జున్, ఈశ్వరయ్య, ప్రేమ్‌కుమార్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, యాదవ సంఘాల సభ్యులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మల్లన్న గుడికి ర్యాలీగా వెలుతున్న బోనాల బృందం

# దళితుల సమస్యల పరిష్కారానికి దళితసేన కమిటీలు

### దళితసేన రాష్ట్ర నాయకులు తుంకి మల్లేశ్

**శామీర్‌పేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

దళితుల సమస్యల పరిష్కారం కోసం దళితసేన కమిటీలను ఏర్పాటు చేసినట్లు, శామీర్‌పేట మండల దళితసేన నూతన కమిటీని ఎన్నుకున్నట్లు, అదే విధంగ మూడుచింతలపల్లి మండలానికి, మున్సిపాల్టీకి అడ్‌హక్ కమిటీ సభ్యులను నియమించటం జరిగిందని దళితసేన రాష్ట్ర నాయకులు తుంకి మల్లేశ్, ఆర్టీసి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటం కృష్ణ లు పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో శామీర్‌పేట ఉమ్మడి మండల దళితసేన నాయకులు దళితసేన నూతన కమిటీ ఎన్నికల సందర్భంగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ దళితసేన రాష్ట్ర నాయకులు తుంకి మల్లేశ్, నాయకులు కె.కృష్ణలు మాట్లాడుతూ దళితసేన నూతన కమిటీల ఏర్పాటు దళితుల సమస్యల పరిష్కారానికి దోహదపడుతాయన్నారు. నూతన కమిటీలు కూడ దళితుల సమస్యలను పరిష్కరించటానికి అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని వారు సూచించారు. నూతన కమిటీలు శామీర్‌పేట ఉమ్మడి మండల దళితసేన నాయకులు మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, దళితసేన సీనియర్ నాయకులు తుంకి మల్లేశ్, కె.కృష్ణ, తుంకి బిక్షపతి, మాజీ ఎంపిటిసి బి.ఓంప్రకాశ్, అంబేద్కర్ యుజవన సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మర్ల నాగరాజు, కైర గణేశ్, కందుల శ్రీనివాస్, మేడిపల్లి ప్రకాశ్, నీరుడి బాను, కందుల శ్రవణ్‌కుమార్, అంకల వేణు, నీరుడి వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీల ఏర్పాటు జరిగింది.

..శామీర్‌పేట మండల దళితసేన కమిటీ నూతన అధ్యక్షులుగా వజ్జెల మురళి (శామీర్‌పేట) ఎన్నికయ్యారు. దళితసేన నాయకులు నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశమయ్యారు. శామీర్‌పేట మండల దళితసేన నూతన అధ్యక్షులుగా వజ్జెల మురళి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా మేడి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా గజ్జెల రాజయ్య, కనుకల బాల్‌రాం, బోయిని రాజు, డప్పుడేవిడ్, ప్రధాన కార్యదర్శిగా నీరుడి బాలేశ్, సంయుక్త కార్యదర్శిలుగా మేడి సాయి కుమార్, ఊరడి వెంకటేశ, ప్రచార కార్యదర్శిలుగా మెరుగు శ్రీనివాస్, బొమ్మర్ల శ్రీకాంత్, కోశాధికారిగ మేడి అంజనేయులు, కార్యవర్గసభ్యులుగా బుర్క పర్శరాం, నీరుడి వీరేశ్, తుంకి భాస్కర్, బోయిని శ్యామ్, కనుకల కాళిదాస్, కైర బాబు, కొమ్ము వెంకటేశలను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు వజ్జెల మురళి పేర్కొన్నారు. అదే విధంగ తూంకుంట అడ్‌హక్ కమిటీ సభ్యులుగా కత్తి రమేశ్, మోహనకృష్ణ, పారునందిస్వామి, శివకుమార్, టి.మధు, మేడి శివ, సిహెచ్ గిరి, శ్యామ్, గణేశ్‌లు, మూడు చింతలపల్లి మండల కమిటీ అడహక్ కమిటీ సభ్యులుగా జిలకర వెంకటేశ, పశుల జహంగీర్, ఉప్పల లక్ష్మయ్య, ఎడ్ల రాములు, ఆగమయ్య, తిరుమలయ్యలను ఏర్పాటు చేశారు. శామీర్‌పేట మం డల కార్యాలయం డాక్టర్ బిర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన అధ్యక్షులు, కార్యవర్గం, కమిటీల వారు ప్రమాణస్వీకారం చేశారు. ఇక దళితసేన కార్యక్రమాలను నిర్వహించటానికి నూతన కమిటీ వారు బాధ్యతలు చేపట్టనున్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల దళితసేన నాయకులు, నూతన కమిటీ అధ్యక్షులు, కార్యవర్గం

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే
# వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

### ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించేందుకు కృషి చేస్తా..ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, రెడ్డి ఐకెసి నాయకులు

**కీసర (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయకుంటే వచ్చె ఎన్నికల్లో గుణపాఠం తప్పదని, ఐదు వేల కోట్లతో చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ (రెడ్డి ఐకెసి) నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనికి రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ (రెడ్డి ఐకెసి) సమన్వయ కర్త పైళ్ల హరినాథ్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేశారు. దీనికి ముఖ్య అథితిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీ కలిసి వస్తే ప్రభుత్వంతో మాట్లాడి కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు తనవంతు కృషి చేస్తానని రెడ్డి సంఘాల కార్యాచరణ కమిటీకి హామీ ఇచ్చారు. ఆ తరువాత రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రెడ్లకు, వైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి, నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయకుండ కాలయాపన చేస్తున్నట్లు వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో మంత్రులను, అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ విద్యా విదానాన్ని పేద రెడ్లకు వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలం, రూ.10 కోట్లతో రెడ్డి సంక్షేమ భవనం నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు, బడ్జెట్ సాధనకు రెడ్లంతా పార్టీలకు అతీతంగ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కార్పోరేషన్ సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. రాష్ట్రరెడ్డి ఐకెసి నాయకులు సంతోష్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సత్యానారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వసంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, రామచంద్రారెడ్డి, రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, హరివర్ధన్‌రెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, విజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించాలి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 106వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ఘట్‌కేసర్ మున్సిపల్ పడమటిసాయిగూడ ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షులు ఎం.భాస్కర్, ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్, ప్రధానకార్యదర్శి వి.శ్రీకాంత్, కార్యదర్శి ఎం.ఉపేందర్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. సబండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం పెంపొందించడానికి పాటుపడ్డారని వారు కొనియాడారు. ఈసందర్భంగా మహత్మా బసవేశ్వరుని 890వ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. బసవేశ్వరుడు యజ్ఞయాగాలు, పూజలు చేయడం మూడనమ్మకాలు, స్వర్గ నరకాలు అబద్ధం అని ప్రజలకు తెలియజేశారని తెలిపారు. బసవన్న కార్ల్‌మార్క్స్ కన్నా ముందే సమానత్వం, సోషలిజం కోసం పోరాటం చేశారని రాజ్యాంగం రాసే సమయంలో అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజలింగప్ప బసవన్న గురించి అంబేద్కర్‌కు తెలియజేశారని పేర్కొన్నారు. సామాజిక స్వేచ్ఛను సాధించనంతకాలం చట్టం ద్వారా ఏస్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదని అని అంబేద్కర్ మాటలను సచిన్ సూక్తిగా చెప్పారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు మేకల దాసు, నర్సింగ్‌రావు, నారాయణ, గణేశ్‌గౌడ్, బాలయ్య, మల్లేశ్, ఆనంద్, నవీన్, సాయికిరణ్, పవన్, అఖిల్, శ్రీకాంత్, నిఖిల్, భరత్‌కుమార్, ప్రశాంత్, లింగం, శివ, ఉపేందర్, కృష్ణంరాజు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న ఫ్రెండ్స్‌యూత్, పీబీఐ సభ్యులు



పిట్టెల గూడెంలో పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు

## గ్రామీణక్రీడలు ఆనందం.. ఆహ్లాదం

**-పిట్టెలగూడెంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్**

**నందిగామ ఏప్రిల్23,ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడలు యువతలో స్నేహ సంబంధాలతో పాటు ఆనందం..ఆహ్లాదాన్ని కల్గిస్తాయని నందిగామ సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లె వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం నందిగామ మండలం పిట్టెలగూడెం గ్రామంలో పిపిఎల్ -7 క్రికెట్ టోర్నమెంట్‌ను జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం గ్రామీణ క్రీడలు దోహదపడతాయన్నారు. మండుతున్న ఎండలను, ఆరోగ్యాలను ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని క్రీడలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జి.చెన్నయ్య,డైరెక్టర్ రవి,మురళి, శ్రీశైలం, రమేష్,శ్రీనివాస్,నందిగామ మాజీ ఉప సర్పంచ్ కృష్ణా గౌడ్, మాజీ వార్డు సభ్యుడు టైలర్ కృష్ణ,గ్రామస్థులు,యువకులు తదితరులున్నారు. ప్రారంభంలో మ్యాచ్‌ను ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్‌లు ,ఇరు జట్లు సన్‌రైజర్స్ హైదాబాద్,చైన్నై సూపర్ కింగ్ మధ్య టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సన్‌రైజర్స్ టీం క్యాప్టన్ సాయికుమార్,చెనై సూపర్ కింగ్ క్యాప్టెన్ శివప్రసాద్‌లు ,జట్టు క్రీడాకారులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ మార్చ్ గోడ పత్రిక విడుదల

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆదివారం నిరుద్యోగ మార్చ్ గోడ పత్రికను బీజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల వ్యవహారిస్తున్న తీరుకు నిరసనగ ఈ నెల 25న చలో మహాబూబ్‌నగర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. మహాబూబ్‌నగర్‌లో నిర్వహించే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనెరు శ్రీనివాస్, రాజు, హారీష్, అనిల్‌కుమార్, రామకృష్ణ, రామ్‌లక్ష్మీన్, నరేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ

**షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** చత్రపతి శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, వీహెచ్‌పీ నాయకుడు బండారి రమేష్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సర్ధార్‌నగర్‌లో చత్రపతి శివాజీ విగ్రహాన్ని శంకర్‌రావుగారి ఆధ్వర్యంలో అవిష్కరించి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 17ఏళ్ల వయస్సులో శివాజీ మొట్టమొదటి సారిగా యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయడం, తాను చేస్తున్న పని పట్ల అంకిత భావం, మచ్చలేని వ్యక్తిత్వం కలవాడన్నారు. ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు.ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భజరంగ్‌దళ్ జిల్లాకో కన్వీనర్ గూడెం రమేష్, సర్పంచ్ మునగపాటి స్వరూపనర్సింలు, ఎంపీటీసీ వనితవెంకటేష్ తదితరులు ఉన్నారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు, లెక్చరర్లు

**తాండూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** తాండూరు పీపుల్స్ కాలేజీ తమ భవిష్యత్‌ను బంగారు బాటలో నడిపించిందని ఆ కాలేజీ పూర్వ విద్యార్థులు గుర్తు చేశారు. విలువలతో కూడిన విద్యను అందించి ఉస్మానియా విశ్వ విద్యాలయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నామని అన్నారు. తమకు ఉత్తమ భోధన అందించిన యాజమాన్యం, ఉపన్యాసకులను ఎన్నటికీ మరిచి పోలేమని వ్యాఖ్యానించారు. ఆదివారం పట్టణంలోని దుర్గా గ్రాండ్యువర్ హోటల్‌లో 1990లో డిగ్రీ పూర్తి చేసుకున్న బిఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అప్పటి ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి ఉపన్యాసకులు వి.రంగారావు, వరలక్ష్మి, బ్రిజ్ గోపాల్, తిప్పయ్య, పీడీ రాంచంద్రయ్య, లైబ్రరియన్ నారాయణ, అటెండర్లు, ప్యూన్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సపాల్ వెంకట్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతం అయ్యారు. నాటి రోజులను నెమరు వేశారు. పూర్వ విద్యార్థులలో అబ్కారీ శాఖ ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి(రాఘపూర్) మాట్లాడారు. పూర్వ విద్యార్థులు మహావీర్ సింగ్, నాగయ్య, అనర్‌సింగ్, సాంబూర్ చంద్రశేఖర్, బంటారం విజయ్, నిర్ని చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, మంగమ్మ, పరిమళ, అనిత, సావిత్రి, పద్మావతి, శకుంతల, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల తర్వాత తాము కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

### యువత అన్ని రంగాల్లో రాణించాలి

**కొత్తూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలిక కేంద్రంలోని సీఎంటీఎల్ సమీపంలో ఏర్పాటు చేసిన కొత్తూర్ ప్రీమియర్ లీగ్ 7వ సీజన్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లలో కేకేఆర్ టీంకు టీషర్టులు అందజేశారు. అనంతరం దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడు తూ యువత అన్నిరంగాల్లో రాణించాలని, విద్యతో పాటు క్రీడలను కూడా ఆస్వాదించాలన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం లభించి రోగాల భారినపడకుండా శరీర ధృడత్వానికి దోహదపడుతుందని, మానసిక ఉల్లాసంతో పాజిటివ్ ఎనర్జీ వృద్ధి చెంది విద్యాభ్యాసంలో రాణించడానికి సులువుగా ఉంటుందని, అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు క్రీడలను అలవాటుపర్చాలని, అంతేకాకుండా క్రీడలు యువతకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరిచే అవకాశం ఉంటుందన్నారు. టీం సభ్యులు సందీప్, గణేష్, ఎస్‌కె శర్మ, అంకిత్, జయ్,అజిత్, విశాల్,చింటూ,మిథున్, సతీష్, మహి, మనీ, వరుణ్, రమణ, ఆనూప్, హరీష్ ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు.



బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



బసవేశ్వరుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



చేవెళ్ల మండలంలోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి

# బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం

## ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఘనంగా జయంతి వేడుకలు

**కడ్తాల్,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** బసవేశ్వరుని బోదనలు స్ఫూర్తిదాయకమని, కుల వ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషి సమాజం మరువలేనిదని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. కడ్తాల పట్టణ కేంద్రంలో ఆదివారం బసవేశ్వర 890వ జయంతి వేడుకలను బసవేశ్వర నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటిసి దశరథ్‌నాయక్, డిసిసిబి డైరెక్టర్ పార్స్ ఛైర్మన్ గంప వెంకటేష్, సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు చాట్ల సర్వేష్, అధ్యక్షులు నేతిశ్వరప్ప, వ్యవస్థాపకులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి బసవ స్వామి చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింగ విక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది బసవేశ్వరుడని, లింగాయకర్మం స్థాపించి చిరుప్రాయంలోనే శివపురాణం గాథలను అవగతం చేసుకున్న మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు మల్లప్ప, రమేష్ అయ్య, ప్రదీప్‌కుమార్, ఈశ్వరప్ప, శంకరప్ప, వినోద్,రాజు, ప్రభులింగం విజయ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### బసవేశ్వరుడి సేవలు చిరస్మరణీయం

**చేవెళ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

బసవేశ్వరుడి సేవలు చీరస్మరణీయమని, అయన సేవలను స్మరించుకోవాలని బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహనికి పూలమాలలు వెసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి మాట్లాడుతూ బసవేశ్వర స్వామి సంఘ సంస్కర్త అని అయన సేవలు ఎల్లప్పుడు చరిత్రలో ఉంటాయాన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, మల్లారెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు, బిజెవైఎం టౌన్ అద్యక్షుడు బండారి శేఖర్‌రెడ్డి, బిజెవైఎం నాయకుల జయసింహారెడ్డి, నాయకులు చాకలి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

### బసవేశ్వరుడి జీవితం అందరికి ఆదర్శం

**నందిగామ ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మహాత్మ బసవేశ్వరుడు నందీశ్వరుడి అవతారమని,భారతీయులలో సమానత్వాన్ని,సోదరభావాన్ని ఏకతను చాటి ప్రేమ,శాంతి సూత్రంతో అడుగులు వేసిన బసవేశ్వరుడి జీవితం సర్వమానవాళికి ఆదర్శమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో మహాత్మ బసవేశ్వరుడి జయంతి వేడుకలు సందర్భంగా సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వీరశైవాన్ని స్థాపించి ఆర్థిక,సామాజిక రాజకీయ ,సాంస్కృతిక మతసంస్కరణలు అపూర్వ విప్లవాలు సృష్టించాయని ఆ మహానీయుని సేవలు ఆజరామరమన్నారు.ఈ వేడుకలో షాద్‌నగర్ మాజీ ఎఎంసి చైర్మన్ నారాయణ రెడ్డి,చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్,మాజీ ఉప సర్పంచ్ చించోటి కృష్ణ,మాజీవార్డు సభ్యుడు టైలర్ కృష్ణ,డైరెక్టర్ రాంబాయి, సురేందర్ రెడ్డి,శివ్వగల్ల జంగయ్య,జాంగారి రాములు, వీరశైవ లింగాయత్ మోముల చంద్రశేఖరప్ప, ధరూర్ సతీష్,పాటిల్,వీరేష్, బస్వరవి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### బసవేశ్వరుడి జయంతి వేడుకల్లో వీర్లపల్లి

దక్షిణాదిలో వీరశైవాన్ని స్థాపించిన బసవేశ్వరుడు శివభక్తుడని, ఆయన చూపిన మార్గం సర్వమానవాళికి ఆదర్శమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిటిసి కొమ్ముకృష్ణ, మేక్కొండ కుమార్ గౌడ్, బోమ్మగల నర్సింహ్మ,యాదగిరి,తడకల జంగయ్య, వీరశైవలింగలతలు చెగు చంద్రమౌళి,మార్గం లింగం,చేగు ప్రభు,చెగూ రాజ్ కుమార్,ధరూర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

### పరిగి పట్టణంలో..

**పరిగి ఏప్రిల్23,ప్రభాతవార్త :** మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా ఆదివారం పరిగి పట్టణంలోని బసవేశ్వరుడి విగ్రహానికి ఎమ్మెల్యే కొప్పు మహేష్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం లక్ష రూపాయలను బసవేశ్వర భవనానికి విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరయ్య, జడ్పిటిసి హరిప్రియ,ప్రవీణ్ రెడ్డి,ఎంపిపి అరవింద్ రావు, రవి, మహిళా అధ్యక్షుడు లక్ష్మి ,ఇతర మహిళలు, మున్సిపల్ కౌన్సిలర్లు,పిఆర్‌టియు అధ్యక్షుడు అమర్‌నాథ్ పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 23,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఆదివారం బసవేశ్వరస్వామి 890వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా బసవేశ్వరస్వామి చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐ ప్రకాష్, వీరశైవ సంఘం సభ్యుడు వజ్రలింగం, వీరన్న, బాల్‌లింగం, భద్రప్ప, నిజలింగం, మహెష్, రవికుమార్, చెన్నయ్య, యాదయ్య, ప్రవీన్, రాములు, మాణెయ్య, శేఖర్ పాల్గొన్నారు.

### శంకర్‌పల్లి మున్సిపల్‌లో..

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లిమున్సిపల్‌లో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఉత్సవాల్లో పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేశారు. విఠలేశ్వర ఆలయం నుంచి బసవేశ్వరుని విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రమౌళి, వీరశైవ సమాజ మం డల అధ్యక్షులు గుండ సూర్యం, సభ్యులు ఆత్మకూరు చంద్రశేఖర్, ఓం ప్రకాష్, మానాటి నాగులు, గుండ రాజేశ్వర్, గుండ శివానందం, గుండె శేఖర్, వీరేందర్, సాత పెద్ద లింగం, గుండె విజయ్‌కుమార్, రవి, కౌన్సిలర్లు రాధాబాలకృష్ణ, వాణిప్రకాష్, నాయకులు మోహన్, మిర్యాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### కుల వ్యవస్థను నిర్మూలించిన వ్యక్తి ఒక బసవేశ్వరుడు

**షాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

సమాజంలో కుల వ్యవస్థను వర్ణబేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి ఒక బసవేశ్వరుడని హోఫ్ పొండేషన్ చైర్మెన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం షాబాద్ మండలంలోని శివాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం బసవేశ్వరుని 890జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. వీరశైవ లింగాయత్, లింగ బలిజ సమాజ నాయకులు లింగప్ప, మల్లిఖార్జున్, బస్వరాజ్, నవీన్, ప్రదీప్, శేఖర్, వీరేష్, మల్లేష్, పర స్వవేది, సందీప్, విశ్వ నాథ్, రవిశంకర్, రాజేష్, మల్లప్ప, రవీందర్ ఉన్నారు.

### విశ్వగురువు బసవేశ్వరుడు

**తాండూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** సమానత్వం సోషలిజం కోసం పోరాటం చేసిన మొట్టమొదటి విశ్వగురువు బసవేశ్వరుడు అని, దేశవ్యాప్తంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించాలని జాతీయ బీసీ సంఘం సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం బసవేశ్వర జయంతి వేడుకలను తాండూరులో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి వివిద రాజకీయ పార్టీ నేతలు, వివిద సంఘాల నాయకులు పూలమాలలో వేసి పూజలు నిర్వహించారు. బీసీ సంఘం ఆద్వర్యంలో జాతీయ బీసీ సంఘం సభ్యులు రాజ్‌కుమార్ బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, యాలాల అధ్యక్షులు లక్ష్మణచారి, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వ రాజ్, నాయకులు రాము ముదిరాజ్, హరిప్రసాద్, నర్సింలు, తాండ్ర నరేష్, నరసింహ, వెంకట్, శివ, శ్రీనివాస్ నర్సింలు, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

### అభ్యుదయ వాది బసవేశ్వరుడు

**పెద్దేముల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సమాజంలో కుల, వర్ణ బేధాలను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. ఆదివారం బసవేశ్వరుడి జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలంలోని కందనెల్లిలో బసవేశ్వరుడి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ టి.మోహన్‌రెడ్డి, టియుడబ్లుజే ప్రతినిధి శ్రీనివాసచారీ, గ్రామస్థులు అంపల్లి సురేందర్, మహేష్, తాటికొండ వెంకటయ్య పాల్గొన్నారు.

### కొడంగల్‌తో పాటు మండల పరిధిలో..

**కొడంగల్,ఏప్రిల్ 23ప్రభాతవార్త**

బసవ జయంతి వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని రావులపల్లి,ఇందనూర్ తదితర గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు.బసవ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పలు గ్రామాల్లో బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం,మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు పలు ప్రదేశాల్లో బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు.అలాగే పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయంలో బసవేశ్వరుడి చిత్రపటానికి మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అర్చకులు గడ్డం చంద్రశేఖర్ అద్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఊరేగింపుగా వచ్చిన ఎద్దుల(బసవణ్ణలు)జతలకు శనిగెలతో కూడిన ప్రసాదం అందించారు.అనంతరం అధ్యాత్మిక భజన మండలి సభ్యులు ఆలయంలో భజన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మండల పరిధిలోని రావులపల్లిలో బసవేశ్వరుడి చిత్రపటానికి గ్రామ సర్పంచ్ రమేష్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్,వీరశైవలింగాయత్ సభ్యులు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు ఆర్.బస్వరాజ్, బుక్క విజయ్‌కుమార్,ఆలయ ఈఓ బాల్‌రాజ్,గంతల సంగప్ప,జగదీశ్,బుక్క బాల్‌ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



బసవ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని బవసవేశ్వర విగ్రహనికి పూలమాలలు పూజలు చేసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైఎస్ ఎంపిపి శివప్రసాద్, ఉరెళ్ళ సర్పంచ్ జాంగీర్, నాయకుల మర్పల్లి క్రిష్ణారెడ్డి, ప్రభులింగం, బ్యాగరి నర్సింలు, తదితరులు (చేవెళ - ప్రభాతవార్త)

### మహాత్మా బసవేశ్వర జయంతి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహాత్మా బసవేశ్వరుడు కులవ్యవస్థ, వర్ణ విభేదాలను లింగవివక్షతల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడని ఘట్‌కేసర్ రైతుసేవాసహకార సంఘం మాజీ డైరక్టర్ కంట్లం చెన్నప్ప అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతిని నిర్వహించారు. శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానం ఆవరణలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. వీరశైవలింగాయత్ సమాజం సభ్యులు బసవేశ్వరుడు అందించిన సేవలను కొనియడారు. బసవేశ్వరుడు అభ్యుదయవాదని, ఆయన ఉపదేషాలు మనుషులందరూ ఒక్కటే కుల, ఉపకులాలు లేవని కుల వ్యవస్థను నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కంట్లం శంకరప్ప, నరేశ్, ప్రదీప్, చందు, భద్రప్ప, మహిళలు పాల్గొన్నారు.

### గొప్ప సంఘసంస్కర్త బసవన్న

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సమాజంలో కుల వ్యవస్తను,వర్ణ భేదాలను,సమూలంగా వ్యదిరేకించిన అభ్యుదయవాది శ్రీ బసవేశ్వర మహరాజ్ అని వీరశైవ లింగాయత్ లింగబలలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్నంశెట్టి శివకుమార్ అన్నారు. బసవేశ్వరుడి 890వ జయంతి సందర్భంగా అదివారం ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా.సమాజం, సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త బసవన్న అని కొనియాడారు. జిల్లా అధ్యక్షులు పట్నంశెట్టి విశ్వనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర మహిళా కార్యదర్శి సుభాషిని,ప్రియాంక, కిరణప్ప, నెల్లి కుమార్, కర్రె శశిధర్,సిద్దప్ప, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో బసశ్వరుడికి నివాళులర్పిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,సర్పంచ్ తదితరులు



జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో బసవేశ్వరస్వామి జయంతి కార్యక్రమం



బసవేశ్వర విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం



బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కందనెల్లి బసవేశ్వర జయంతిలో పాల్గొన్న శుభప్రద్‌పటేల్



శ్రీమహాదేవుని ఆలయంలో బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



తహశీల్దార్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఎదులాబాద్‌లో బసవేశ్వరునికి నివాళులు అర్పిస్తున్న వీరశైవలింగాయత్ సభ్యులు


చీకుర్తిలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## చీకుర్తిలో బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ

**న్యాల్‌కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని చీకుర్తి గ్రామంలో ఆదివారం విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. విశ్వగురువు బహాత్మా బసవేశ్వరుడు సమాజ ఉన్నతికి, మహిళల ఆదరణకు చేసిన త్యాగాలను, రచించిన వచనాలను ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల వీరశైవ లింగాయత్ సమాజ్ గౌరవ అధ్యక్షులు గార్లపల్లి శివరాజ్ సమాజ్ భాధ్యులు మాతంశెట్టి రాజ్‌కుమార్, శరణప్ప, హోతి నాగిశెట్టి, జి మల్లికార్జున్, జి మనోహర్, డి రమేష్, జి.రమేష్, వై.భూమ్‌రెడ్డి, బి శ్రీనివాస్‌రెడ్డి, పపీర్‌రెడ్డి, కె మోహన్‌రెడ్డి, రవి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన దాసరతి వచ్చేందర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాల్‌కల్ ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, బిఆర్‌ఎస్ మొగుడంపల్లి, జహీరాబాద్, కోహీర్ మండలాల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాములుయాదవ్, నర్సింలుయాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు, ప్రజాప్రతినిధులు నారాయణయాదవ్, బంగారి సురేష్, రాజు, నర్సింహులు, విజయ్‌కుమార్, ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ, తట్టు నారాయణయాదవ్, పర్వేజ్, తీమోతి, రాంచందర్, అబ్రహం, విల్సన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డీలక్స్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే


జహీరాబాద్‌లో డీలక్స్ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ డిపో నుంచి హైదరాబాద్‌కు టూ స్టాప్‌లో వెళ్లే డీలక్స్ బస్సును ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ జహీరాబాద్‌ను హైద్రాబాద్‌కు వెళ్లే ప్రయాణికులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకునందుకు డీలక్స్ బస్సులు ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. జహీరాబాద్ నుంచి హైద్రాబాద్ వరకు కేవలం రెండు స్టాపుల్లో మాత్రమే బస్సు ఆగుతుందని, దీంతో ప్రయాణీకులు సమయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్టీసి రీజనల్ మేనేజర్ ఎం సుదర్శన్, డిపో మేనేజర్ రజని కృష్ణ, ఆర్టీసి సిబ్బంది, బిఆరఎస్ నాయకులు పాల్గొన్నారు. డిపోలో డీలక్స్ బస్సును ఎమ్మెల్యే మాణిక్‌రావు కొంత దూరం తోలి అందరికి ఆశ్చర్య పరిచారు.

## 25న నారాయణ్‌ఖేడ్ ప్లీనరీని విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారాం

**కంగ్టి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న నారాయణఖేడ్ ప్లీనరీ సమావేశాన్ని బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కె గంగారాం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్లీనరీ సమావేశానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. హెచ్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్లీనరీని జయవంతం చేయాలని సూచించారు.


## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల శివారులో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్, ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పండరి, ఆత్మకమిటి డైరెక్టర్ నాగిశెట్టిపాటిల్, నాయకులు, ప్రజాప్రతినిధులు విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతికి పాటుపడదాం

**-బిఆర్ఎస్ శ్రేణులకు అధ్యక్షుల సూచన**

**పుల్కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం లాల్‌సింగ్ నాయక్ తండాల్లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. పార్టీ అభ్యున్నతనికి మూడవసారి బిఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గిరిధర్, ఎంపిటిసి సభ్యులు సుశీల జైసింగ్, బిఆర్ఎస్‌వి నాయకులు దినేష్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాండు, పవన్, రాములు, రతన్, మురహరి, సేవ్య చంద్రియా, పండు, నాణ్య రవి, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.


లాల్‌సింగ్‌నాయక్ తండాలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం దృశ్యం


బసవ జయంతివేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


దోసపల్లిలో బసవ జయంతిఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు


నాగల్‌గిద్దలో జయంతిలోపాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


చౌటకూరు తహసీల్దార్ కార్యాలయంలో...

# బసవేశ్వరుని అడుగు జాడల్లో నడుచుకోవాలి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో బసవేశ్వర 890వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీవిశ్వగురు జగత్ జ్యోతి మహాత్మా బసవేశ్వర అడుగుజాడల్లో నడుచుకోవాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని బసవేశ్వర చౌక్‌వద్దగల బసవేశ్వరుని విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వర అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జీ, అభిషేక్ శెట్కార్, రవీందర్‌నాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లయాక్, పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్, అనంతసాగర్ సర్పంచ్ రాజు, దోసపల్లి సర్పంచ్ సంజీవులు, కొమ్ము శేఖర్, పారిశెట్టి, భూమయ్య పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని దోసపల్లి, మైకోడ్, తోర్నాల్, బాదల్‌గావ్ తదితర గ్రామాల్లో బసవేశ్వర విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో బసవేశ్వర ఊరేగింపు కార్యక్రమాలు భజనలు చేస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహంచి ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. నాగల్‌గిద్దలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని బసవేశ్వర చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బసవన్న విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజలు నిర్వహించి జయంతి ఉత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయాకార్యక్రమాల్లో ఎంపిడిఓ రాజశేఖర్ కవ్‌లాస్, ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పండరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగిశెట్టిపాటిల్, నాయకులు, ప్రజాప్రతినిధులు విజయ్ కుమార్, ప్రేమ్‌కుమార్, భీమన్న పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయాగ్రామాల్లో ఆదివారం విశ్వగురువు మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని బసవన్న విగ్రహాలకు, చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. కంగ్టి తోపాటు నాగూర్(క),తడ్కల్ తదితర గ్రామాల్లో జయంతి ఉత్సవాలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జయంతిని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు.

**చౌటకూరు మండలంలో...**

**చౌటకూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో బసవేశ్వర చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షులు ప్రభు లింగం గౌడ్, గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఎస్ఎంసి చైర్మన్ సత్యగౌడ్, నాయకులు, ప్రజాప్రతినిధులు మల్లికార్జున్‌గౌడ్, గాండ్ల శ్రీనివాస్, ఆర్ఐ నాగరాజు, వీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**


కంగ్టిలో బసవేశ్వర విగ్రహానికి పూజలు నిర్వహించిన దృశ్యం

విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బీరంగూడ చౌరస్తాలో ఆదివారం బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడు చూపిన మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్, నాయకులు పరమేశ్ యాదవ్, వీరశైవ లిలంగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు.


ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సిద్దిపేటలో ఈటెల దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మీ, ఎం.డి.ఇమామ్(అత్తు)లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అదివారం మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి డబ్బులు ఇచ్చిందని చేసిన ఈటెల రాజేందర్ చేసిన తప్పుడు అరోపణలను నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాజేందర్‌కు, బిజెపికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిజెపి అంటేనే అబద్దాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. మతతత్వ పార్టీయైన బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడ ం ఖాయమన్నారు. రాష్ట్రంలో బిజెపి ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు అదరించరని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజయ్య. సరోజని,లలిత, లక్ష్మీ, స్రవంతి, రజిని, శ్యామల, లక్ష్మీ, బిక్షపతి, గయాజుద్దీన్, పావని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో శ్రీశతచండి యాగం

**-పాల్గొన్న భక్తులు, నాయకులు**

**ఝరాసంగం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రీశతచండి మహాయాగం పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా 3వ రోజైన ఆదివారం కేతకి సమేత పార్వతీ దేవి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆవహిత దేవత పూజ, గనపతి పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ట, చండీ ఆహ్వానం, నవరస మంత్రం, మహా పూర్ణాహుతి, సుమాసిని కుమారి పూజ, యోగిని బాలి వైభవంగా నిర్వహించారు. పూజా ముగింపు కార్యక్రమాలకు కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవదూతగిరి మహారాజ్, ఆలయ ఇఓ శశిదర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నర్సింహులు పాటిల్, ఆలయ కమిటి బాధ్యులు ఎంపి నాగన్న, లక్ష్మయ్య, నారాయణరెడ్డి, సంగన్న ముదిరాజ్, సిద్దనన పాటిల్, మల్లికార్జున్‌పాటిల్, నీల రాజేశ్వర్‌గుప్తా, రమేష్ పాల్గొన్నారు.


ఝరాసంగంలో కొనసాగుతున్న శ్రీశతచండి యాగం దృశ్యం


బసవజయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యాలు

## ఆదర్శ ప్రాయుడు బసవేశ్వరుడు

**టేక్మాల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలో బొడ్మట్‌పల్లి, టేక్మాల్‌ల్లో ఆదివారం శ్రీమహాత్మా బసవేశ్వరుని 890వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 12వ శాతాబ్దంలో కర్ణాటక రాష్ట్రంలో అవతరించిన బసవేశ్వరుడు గొప్ప దార్శనికుడని, కుల మత వర్ణ లింగ వివక్షలులేని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సమతా మూర్తి అని అభివర్ణించారు. భారతీయ ఆత్యాత్మిక ప్రపంచంలో వీరశైవం స్థాపించి మతాన్ని విప్లవీకిరించారన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్‌లో శివప్ప, రమేష్ వీరప్ప, కిశోర్, సాగర్, అనిల్, సంతోష్‌లతో ఆయా పార్టీల నాయకులు అవినాష్, భాస్కర్ సుప్రజ, సిద్దయ్య, రవి, సేవలాల్, సుధాకర్, రమేష్, బొడ్మట్‌పల్లిలో వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు నర్సప్ప, సభ్యులు నాగప్ప, వినోద్ కుమార్ వీరప్ప, ఈశ్వరప్ప, రవీంధర్, నర్సప్ప,వీరయ్య స్వామి, శ్రావణ్‌కుమార్, సాయి, గంగాధర్, వీరభద్రప్ప, విజయ్‌కుమార్, చంద్రప్ప, శివకుమార్, ధనుంజయగౌడ్, రాజేష్‌గౌడ్, డాకయ్య, శ్రీనివాస్, మొగులయ్య, పోచయ్యలతో పాటు తదితరులున్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు


బసవేశ్వర జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మహాత్మా బసవేశ్వర 890వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బసవేశ్వర విగ్రహాలకు, చిత్ర పటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఉత్సవంలో ఆత్మకూర్ నాగేష్ పాల్గొని బసవన్నకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చేసిన సేవలను కొనియాడారు. 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు కుల, వర్ణ వివక్షను రూపుమాడానికి, కులాంతర వివాహాలను ప్రోత్సహించేందుకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బసవేశ్వరుడి నామకరణం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ తీరును కొనియాడారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్‌లు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విఓఏల సమ్మె

**న్యాల్‌కల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఇందిరా క్రాంతి పథకం విఓఏల నిరవధిక సమ్మె ఆదివారంతో 7వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన 9 డిమాండ్ సాధన కోసం విఓఏలు టెంట్ వేసుకుని సమ్మె నిర్వహిస్తున్నారు. తమ న్యామైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఓఏల సంఘం కార్యదర్శి నాగేందర్, విఓఏలు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**బెజ్జంకి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం మండల పరిధిలోని చీలాపూర్, మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు దళారులను నమ్మిమోసపొవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధరపొందాలన్నారు. అలాగే మండల పరిధిలోని గుండారం, చీలాపూర్‌పల్లి, పోతారం, బెజ్జంకి, దాచారం, తోటపల్లి, దేవక్కపల్లి గ్రామాల్లో పర్యటించి కళ్యాణలక్ష్మీ పథకం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ రాగుల మొండయ్య, ఎపిఎం నర్సయ్య, ఎఎంసి డైరెక్టర్ దీటిరాజు, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, దేవయ్య, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


## పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్(కోహీర్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన బడంపేట్ ధయాకర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్ఎస్ ఇన్సురెన్స్ చెక్కును ఆదివారం పంపిణి చేశారు. పార్టీలో క్రీయశీల సభ్యత్వం గల దయాకర్ ఇటీలవ ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. పార్టీలో సభ్యత్వం ఉన్న వారికి బిఆర్ఎస్ ఇన్సురెన్స్ కింద 2 లక్షల రూపాయలను అందిస్తోంది. ఇందులో భాగంగా దయాకర్ కుటుంబ సభ్యులు 2 లక్షల ఇన్సురెన్స్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో కోహీర్, జహీరాబాద్ మండలాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, రాములు యాదవ్, బడంపేట రాచన్నస్వామి ఆలయ కమిటి చైర్మన్ రాజు స్వామి, గ్రామ సర్పంచ్ నర్సింహులు, నాయకులు ఇజ్రాయిల్ బాబి పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** వేసవి కాలంలో బాటసారులకు, పేదలకు అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్‌రోడ్డులో అదివారం కెఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ అంబలి కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో రాగి అంబలి తీసుకోవడం అరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అలాగే ఫౌండేషన్ అధ్వర్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లిలో అంబలి కేంద్రంతోపాటు చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అయా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలరాజు, కాకతీయ టెక్నోస్కూల్ చైర్మన్ మల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొండ రాజ్‌కుమార్, ఎజాజ్‌పటేల్, ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ యూసుఫ్, కిరణ్, వెంకట్, రమేష్, గౌరీ, గిరి, శ్రీకాంత్, రాజు, శ్రీధర్, మదూరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న దృశ్యం

**చేర్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండలపరిధిలోని అకునూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సర ంలో పదో తరగతి చదివిన విద్యార్థులు అదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరి బాగోగులు ఒకరిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యానేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. తమతో చదువుకొని అర్ధాంతరంగా మృతి చెందిన తోటి స్నేహితులకు, ఉపాధ్యాయులకు నివాళులర్పించారు.

## బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త

**జహీరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. ఆదివారం ఆయా మండాల్లోని గ్రామాల్లో 890వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ శెట్కార్, ప్రధాన కార్యదర్శి రేకుల్లి సుభాష్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, శంకర్‌పాటిల్, డాక్టర్ శరణప్ప, వినయ, బసవ దళ్, లింగాయత్ సమాజ్ బాధ్యులు పాల్గొన్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో బైక్ ర్యాలీని నిర్వహించారు.

# వనదుర్గాదేవి మాత సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

దండకారణ్యంలో స్వయంభూవుగా కొలువుదీరి నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో ఆలయానికి అమ్మవారిని స్మరిస్తూ చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి భోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్థివ శర్మ, మురళి శర్మ, రాము శర్మ, రాజశేఖర్ శర్మలు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం నింపి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.



ఏడుపాయల వనదుర్గాదేవికి పూజలు చేస్తున్న అర్చకులు, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు